నల్లసముద్రంలో కలిసేది.. యూరప్‌లో పొడవైనది

గ్రూప్స్, టెట్ ప్రత్యేకం
జాగ్రఫీ

సముద్ర శాస్త్రం

- భూమి ఉపరితల విస్తీర్ణంలో సముద్రాలు 71 శాతం ఆవరించి ఉన్నాయి. సముద్రాల, మహా సముద్రాల విస్తరణ ఆవరించి ఉంది. ఈ జలాలను ఐదు మహా సముద్రాలుగా విభజించారు.
  1. పసిఫిక్ మహాసముద్రం
  2. అట్లాంటిక్ మహా సముద్రం
  3. హిందూ మహా సముద్రం
  4. అంటార్కిటిక్ మహాసముద్రం
  5. ఆర్కిటిక్ మహాసముద్రం.
- మహా సముద్రాల్లో మూడు వైపులా విశాల భూభాగం ఆక్రమిస్తే దాన్ని అఘాతం అంటారు.
- సముద్రాల లోతును పాతోమీటర్‌తో కొలుస్తారు. (ఒక పాథమ్ 6 అడుగులు లేదా 1.8 మీటర్లు) సముద్రాల సరాసరి లోతు 3800 మీటర్లు.
- సముద్రాల లోతు భూమి మీద అన్ని సముద్రాల్లో ఒకే విధంగా లేదు. లోతును బట్టి సముద్ర భూతలాన్ని నాలుగు భాగాలుగా విభజించవచ్చు.
  ఎ. ఖండ తీరపు అంచు
  బి. ఖండ తీరపు వాలు
  సి. అగాధ సముద్ర మైదానం
  డి. మహాసముద్ర అగాధం

లవణీయత

- 1000 గ్రా. సముద్రపు నీటిలో కలిగి ఉన్న లవణాల మొత్తం పరిమాణాన్నే లవణీయత అంటారు.
- సముద్రంలోని లవణాల్లో సోడియం క్లోరైడ్ ముఖ్యమైనది. సగటున 1000 గ్రా. సముద్ర నీటిలో 35 గ్రా. లవణీయత ఉండటాన్ని సాధారణ లవణీయత అంటారు.

పసిఫిక్ మహాసముద్రం

- ఇది ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఆసియా, ఆస్ట్రేలియా ఖండాల మధ్య విస్తరించి ఉంది. ఈ మహాసముద్రం డెల్టా ఆకారంలో ఉంటుంది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత లోతైన, అధిక దీవులు ఉన్న మహాసముద్రం.
- దీనికి మాజిలాన్ అనే శాస్త్రవేత్త 'శాంత సముద్రం' అని నామకరణం చేశాడు.
- ఇందులో పపువాన్యూగినియా అతిపెద్ద దీవి కాగా మేరియానా ట్రెంచ్ అత్యంత లోతైన ప్రాంతంగా ఉంది.
- మేరియానా ట్రెంచ్ లోతు 11,022 మీ. ఇది ఫిలిప్పీన్స్‌కు దగ్గరలో గ్వామ్ దీవి సమీపంలో ఉంది.

అట్లాంటిక్ మహా సముద్రం

- ఇది 'S' ఆకారంలో ఉంటుంది.
- ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఐరోపా, ఆఫ్రికా ఖండాల మధ్య విస్తరించి ఉంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద రెండో మహాసముద్రం.
- ఇది అత్యంత రద్దీగా ఉండే మహాసముద్రం. హెర్రింగ్ అనే చేపలు ఎక్కువగా లభించడం వల్ల దీన్ని 'హెర్రింగ్ పాండ్' అని పిలుస్తారు.
- ఈ మహాసముద్రంలో అడుగు భాగంలో అతి పొడవైన పర్వత శ్రేణి ఉంది. దీన్ని అట్లాంటిక్ రిడ్జ్ అంటారు.
- ఈ మహాసముద్రంలో గ్రీన్‌ల్యాండ్ అతి పెద దీవి. లోతైన ప్రాంతం పోర్టోరికో ట్రెంచ్. దీని లోతు 10,475 మీ.

హిందూ మహాసముద్రం

- ఇది ఆఫ్రికా, ఆసియా, ఆస్ట్రేలియా ఖండాల మధ్య విస్తరించి ఉన్నది. ఈ మహాసముద్రం M ఆకారంలో ఉంది. ఇది అతిపెద్ద మూడో మహాసముద్రం.
- ఈ మహాసముద్రంలో అతి పెద్ద దీవి మలగాసే/మడగాస్కర్. లోతైన ప్రాంతం జావాట్రెంచ్. దీని లోతు 7,450 మీ.

అంటార్కిటికా మహాసముద్రం

- ఈ మహాసముద్రం పసిఫిక్, అట్లాంటిక్, హిందూ మహా సముద్రాలకు దక్షిణ భాగంలో ఉన్నది. కాబట్టి దీన్ని 'దక్షిణ మహా సముద్రం' అంటారు.

ఆర్కిటిక్ మహా సముద్రం

- ఇది ప్రపంచంలోనే అతిచిన్న మహాసముద్రం. ఇది ఉత్తర ధ్రువంలో ఉంది. ఈ ప్రాంతంలో భారత్ ఏర్పాటు చేసిన పరిశోధన కేంద్రం హిమాద్రి.
- దీవి- అన్ని వైపులా నీరు ఉండి మధ్యలో భూభాగం ఉంటే దాన్ని దీవి అంటారు.

- ప్రపంచంలోనే అతిపెద్ద దీవి- గ్రీన్‌లాండ్ (ఐరోపా వాయవ్య ప్రాంతం)
- అర్ధ చంద్రాకారంలో ఏర్పడిన దీవుల సమూహాన్ని అర్చిపెలాగో అంటారు. ఉదా: ఇండోనేషియా, ఫిలిప్పీన్స్.

సముద్రపు నీటిలో కలిగి ఉన్న లవణాల నిష్పత్తి

లవణాలు	పరిమాణ శాతం	శాతం
సోడియం క్లోరైడ్	27.213	77.8
మెగ్నీషియం క్లోరైడ్	3.807	10.9
మెగ్నీషియం సల్ఫేట్	1.658	4.7
కాల్షియం సల్ఫేట్	1.260	3.6
పొటాషియం సల్ఫేట్	0.863	2.5
కాల్షియం కార్బొనేట్	0.123	0.3
మెగ్నీషియం బ్రోమైడ్	0.076	0.2

ప్రపంచ దీవులు

- నాలుగు వైపుల నీటితో ఆవరించిన భూభాగాన్ని దీవి లేదా ద్వీపం అంటారు. ఇవి ఎక్కువగా సముద్ర ప్రాంతాల్లో నెలకొని ఉంటాయి.

మహాసముద్రాల విస్తీర్ణం, అత్యధిక లోతు

- పసిఫిక్ మహాసముద్రం 1,65,200,000 చ.కి.మీ విస్తీర్ణం కలిగి ఉంది. ఇందులోని మేరియానా 10,920 మీటర్ల లోతు ఉంది.
- అట్లాంటిక్ మహా సముద్రం 1,06,400,000 చ.కి.మీ విస్తీర్ణం కలిగి ఉంది. ఇందులో ఉండే పోర్టోరికో 9,200 మీటర్ల లోతుతో ఉంది.
- హిందూ మహా సముద్రం 70,560,000 చ.కి.మీ విస్తీర్ణంలో ఉంది. 3741 మీటర్ల లోతు కలిగి ఉంది.

ఖండాల వారీగా సముద్రాలు

మధ్యధరా సముద్రం: యూరప్-ఆఫ్రికా-ఆసియా ఖండాల్లో విస్తరించి ఉంది.
- ఈ సముద్రం పూర్తిగా భూభాగంతో చుట్టి ఉంది. జిబ్రాల్టర్ జలసంధి ద్వారా అట్లాంటిక్‌లో కలుస్తుంది.

బేరింగ్ జలసంధి: ఆసియా (సైబీరియా), అమెరికా (అలస్కా) మధ్య విస్తరించింది.
- ఇది పసిఫిక్ మహాసముద్రం ఉత్తరవైపునకు కొనసాగింపు. ఉత్తర అమెరికా-ఆసియా ఖండాల మధ్య బేరింగ్ జలసంధి ఉంది.

నల్ల సముద్రం: ఆగ్నేయ యూరప్‌లో విస్తరించింది. ఇది భూ అంతర్భాగ సముద్రం.

దక్షిణ చైనా సముద్రం: దక్షిణ చైనా ప్రాంతంలో ఉంది. ప్రపంచంలో అతిపెద్ద సముద్రం.

ఎర్ర సముద్రం: ఆసియా-ఆఫ్రికా మధ్య విస్తరించి ఉంది.
- ఇది భూ పరివేష్టిత సముద్రం హిప్పాలస్ (గ్రీకు) అనే నావికుడు ఎర్ర సముద్రం మీదుగా భారత్‌కు సముద్ర మార్గం కనిపెట్టాడు.
- దీని లవణీయత ప్రపంచ సగటు కంటే అధికం.
- ఇది హిందూ అట్లాంటిక్ మహాసముద్రాలను కలుపుతుంది.

కాస్పియన్ సముద్రం: యూరప్-ఆసియా సరిహద్దుల్లో ఉంది. ఇది ప్రపంచంలో అతిపెద్ద ఉప్పునీటి సరస్సు.

కరేబియన్ సముద్రం: మధ్య అమెరికా-క్యూబా, మెక్సికో (ఉత్తర-దక్షిణ అమెరికా ఖండాల మధ్య) విస్తరించింది. వెస్టిండీస్ దీవులు ఇక్కడే ఉన్నాయి.

పసుపు సముద్రం: చైనా-కొరియాల మధ్య ఉంది. పసిఫిక్ మహాసముద్రంలో ఉంది.

లాబ్రడార్ సముద్రం: కెనడా-గ్రీన్‌ల్యాండ్ మధ్య నెలకొని ఉంది. డేవిస్ జలసంధి ఈ సముద్రం ద్వారానే ఏర్పడుతుంది.

జపాన్ సముద్రం: జపాన్ దీవుల సముదాయం-సఖాలిన్ దీవుల మధ్య విస్తరించింది. పసిఫిక్ మహాసముద్రంలో ఉంది.

అరల్ సముద్రం: మధ్య ఆసియా. ఇది ఒక సరస్సు

బ్యూఫోర్ట్ సముద్రం: కెనడా-ఆర్కిటిక్ మహాసముద్రంలో నెలకొంది.

తెల్ల సముద్రం: రష్యా- ఆర్కిటిక్ మహాసముద్రంలో ఉంది.

ద్వీపకల్పాలు

- మూడు వైపులా నీటితో ఆవరించి ఒకవైపు భూభాగంతో కలిసిన భూభాగాన్ని ద్వీపకల్పం అంటారు.
- ప్రపంచంలో అతిపెద్ద ద్వీపకల్పం- అరేబియా (ఆసియా ఖండం)
- ప్రపంచంలో రెండో పెద్ద ద్వీపకల్పం- దక్షిణ భారత పీఠభూమి (ఆసియా)
- ప్రపంచంలో మూడో ద్వీపకల్పం- అలస్కా (ఉత్తర అమెరికా)
- ప్రపంచంలో నాలుగో ద్వీపకల్పం- లాబ్రడార్ (ఉత్తర అమెరికా)
- ప్రపంచంలో ఐదో ద్వీపకల్పం- స్కాండినేవియా (ఐరోపా)

మహాసముద్రాలు	సగటు లోతు
పసిఫిక్ మహా సముద్రం	4028 మీ
అట్లాంటిక్ మహా సముద్రం	3926 మీ
హిందూ మహా సముద్రం	3897 మీ
ఆర్కిటిక్ మహా సముద్రం	1205 మీ



ముఖ్య నదులు

ఆఫ్రికా ఖండం

నైలు: ఈజిప్టు దేశంలో ప్రవహిస్తుంది.
- ప్రపంచంలో అతి పొడవైన నది (6853 కి.మీ). ఈజిప్టు వరప్రసాదం అంటారు. ఈ నదిపైనే అశ్వాన్ ఆనకట్ట, నాజర్ సరస్సులు ఉన్నాయి.

జైర్ లేదా కాంగోనది: రిపబ్లిక్ దేశంలో ఉంది. భూమధ్యరేఖను రెండుసార్లు దాటడం దీని ప్రత్యేకత.
- ఆఫ్రికాలో అఫ్‌కాంగో పొడవు 4700 కి.మీ

నైగర్: ఆఫ్రికాలో ఉంది. ఆఫ్రికా ఖండంలో మూడో పెద్ద నది.

ఆరెంజ్: నమీబియాలో నెలకొంది. నమీబియా-దక్షిణాఫ్రికాల మధ్య సరిహద్దు.

జాంబేజీ: జాంబియా-జింబాబ్వే. విక్టోరియా జలపాతం ఈ నదిపైనే ఉంది.

లింపోపో: జింబాంబ్వే-దక్షిణాఫ్రికా. ఆఫ్రికా ఖండంలో మకర రేఖను దాటుతుంది.

ఉత్తర అమెరికా ఖండం

మిసిసిపి: అమెరికా (ముస్సోరి)- ఉత్తర అమెరికా ఖండంలో పెద్ద నది. ఇది 'పక్షి అడుగు' ఆకారంలో డెల్టాను ఏర్పరచింది. గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో కలుస్తున్నది.

కొలరాడో: అమెరికా- ఈ నది వల్ల ప్రపంచంలోనే అతి పెద్దదైన 'గ్రేట్ కాన్యన్' (అగాధ దరి) ఏర్పడింది. ఈనదిపై 'హూవర్' ఆనకట్ట ఉంది.

మెకంజీ: కెనడా- బ్యూఫోర్ట్ సముద్రంలో కలుస్తుంది.

సెయింట్ లారెన్స్: కెనడా-అమెరికా- ప్రపంచంలో పెద్దదైన 'నయాగరా' జలపాతం ఉంది.

దక్షిణ అమెరికా ఖండం

అమెజాన్: ప్రపంచంలో పెద్దనది. రెండో పొడవైన నది (6437 కి.మీ). దీనికి నిగ్రో అనే ఉపనది ఉంది.

ఒరినాకో: వెనెజులా- అతిపెద్ద పెట్రోలియం నిక్షేపాలు ఉన్నాయి.

పరన: బ్రెజిల్- బ్రెజిల్-పరాగ్వే మధ్య కలదు.

యూరప్ ఖండం

ఓల్గా: రష్యాలో ఉంది. యూరప్‌లోనే పొడవైనది. ఇది నల్ల సముద్రంలో కలుస్తుంది.

పో: ఇటలీ- అడ్రియాటిక్ సముద్రంలో కలుస్తుంది.

స్ప్రే: జర్మనీ- జర్మనీ రాజధాని బెర్లిన్ ఈ నది ఒడ్డున ఉంది.

సీన్: ఫ్రాన్స్- ఫ్రాన్స్ రాజధాని పారిస్ నగరం ఈ నది ఒడ్డున ఉంది. ఇది ఇంగ్లిష్ చానల్‌లో కలుస్తుంది. (అట్లాంటిక్ మహా సముద్రం)

డాన్యూబ్: యూరప్‌లోని 9 దేశాల గుండా ప్రవహిస్తుంది. అందుకే దీన్ని 'అంతర్జాతీయ నది' అంటారు. ఇది చివరకు నల్ల సముద్రంలో కలుస్తుంది.

ఉరల్: రష్యా-ఆసియా-యూరప్ మధ్య సరిహద్దుగా ఉంది.

ఆసియా ఖండం

హొయాంగ్ హో: చైనాలో ఉంది. దీన్నే పసుపు నది అని అంటారు. చైనా దుఃఖదాయనిగా పేర్కొంటారు. (5465 కి.మీ)

మెకాంగ్: బర్మా-చైనా మధ్య ఉంది. ఆగ్నేయాసియాలో పెద్ద నది (4909 కి.మీ)

సింధూ: భారత్-పాకిస్థాన్ మధ్య ప్రవహిస్తుంది. హిమాలయ నదీ వ్యవస్థలో అతి పెద్దది. ఎక్కువ భాగం పాకిస్థాన్‌లో ప్రవహించి కరాచీ వద్ద అరేబియాలో కలుస్తుంది.

బ్రహ్మపుత్ర: భారత్-బంగ్లాదేశ్ మధ్య ప్రవహిస్తుంది. అసోం, అరుణాచల్‌ప్రదేశ్ గుండా ప్రవహించి బంగ్లాదేశ్‌లో గెలుండో అనే ప్రాంతం వద్ద పద్మానది (గంగానది)తో కలుస్తుంది.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

ఎస్‌బీఐలో పీవో పోస్టులు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 541 (వీటిలో 500 రెగ్యులర్, 41 బ్యాక్‌లాగ్ ఖాళీలు ఉన్నాయి)
- **పోస్టులు:** ప్రొబేషనరీ ఆఫీసర్
- **అర్హతలు:** డిగ్రీ, బీఈ/బీటెక్, మెడికల్, సీఏ లేదా తత్సమాన అర్హత గల అభ్యర్థులు. ప్రస్తుతం డిగ్రీ చదవుతూ సెప్టెంబర్ నాటికి డిగ్రీ పూర్తయ్యేవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 14
- **వెబ్‌సైట్:** https://sbi.co.in

ఎస్ఎస్‌సీ సీహెచ్ఎస్ఎల్-2025

కేంద్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి నిర్వహించే కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవల్ ఎగ్జామినేషన్ (సీహెచ్ఎస్ఎల్)-2025 ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 3131
- **పోస్టులు:** ఎల్‌డీసీ/ జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, గ్రేడ్ ఏ డేటా ఎంట్రీ ఆపరేటర్
- **అర్హతలు:** ఇంటర్ ఉత్తీర్ణత. 18- 27 ఏండ్ల మధ్య ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 18
- **వెబ్‌సైట్:** https://ssc.nic.in

మేనేజ్‌లో...

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 7
- **పోస్టులు:** జూనియర్ స్టెనోగ్రాఫర్, యూడీసీ, ఎంటీఎస్, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 27
- **వెబ్‌సైట్:** https://www.manage.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- టెట్: సైకాలజీ, సోషల్ స్టడీస్

కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

'ప్వానీ మాలిక్యూలర్ ఫామ్' దోమను ఎక్కడ కనుగొన్నారు?

1. దేశంలో ఏ రాష్ట్రం మొదటి ఏఐ ఆధారిత రియల్ టైమ్ ఫారెస్ట్ అలర్ట్ సిస్టమ్‌ను ప్రారంభించింది?
   1) కేరళ 2) మధ్యప్రదేశ్
   3) అసోం 4) తెలంగాణ
2. 2024-25 సీజన్‌కు ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ వార్షిక అవార్డుల ప్రదానోత్సవం ఎక్కడ జరిగింది?
   1) భువనేశ్వర్ 2) అహ్మదాబాద్
   3) సూరత్ 4) న్యూఢిల్లీ
3. అంగోలా తన రక్షణ దళాలను ఆధునీకరించడానికి భారత ప్రభుత్వం ఎంత రుణం అందిస్తుంది?
   1) 200 మిలియన్ డాలర్లు
   2) 500 మిలియన్ డాలర్లు
   3) 700 మిలియన్ డాలర్లు
   4) 300 మిలియన్ డాలర్లు
4. దేశంలో ఏ ప్రదేశంలో దేశ క్షిపణి పరీక్ష పరిధిని ఏర్పాటు చేస్తున్నారు?
   1) గన్నవరం 2) నాగాయలంక
   3) పమిడిముక్కల 4) మచిలీపట్నం
5. 2025, మేలో యాక్సిస్ బ్యాంక్ తన నియంత్రణ మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు ఆర్బీఐ ఎంత ద్రవ్య జరిమానా విధించింది?
   1) రూ. 32.60 లక్షలు
   2) రూ. 30.60 లక్షలు
   3) రూ. 25.60 లక్షలు
   4) రూ. 29.60 లక్షలు
6. ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ చీఫ్‌గా నియమితులైనవారు?
   1) ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్
   2) లెఫ్టినెంట్ జనరల్ ప్రతీక్ శర్మ
   3) ఎయిర్ మార్షల్ ఎస్‌పీ ధర్కర్

   4) ఎయిర్ మార్షల్ నర్మదేశ్వర్ తివారీ
7. ఉత్తరప్రదేశ్‌లోని ఏ జిల్లాలో గంగా మోటార్ వేలో ఐఏఎఫ్ క్యాలీ రాత్రి ల్యాండింగ్‌ను నిర్వహించింది?
   1) లక్నో 2) షాజహాన్‌పూర్
   3) వారణాసి 4) ప్రయాగ్‌రాజ్
8. న్యూఢిల్లీలో జరిగిన మొదటి జాతీయ మధ్యవర్తిత్వ సమావేశాన్ని ఎవరు ప్రారంభించారు?
   1) నరేంద్ర మోదీ 2) సంజీవ్ ఖన్నా
   3) ద్రౌపది ముర్ము
   4) అర్జున్ రామ్ మేఘవాల్
9. 2024-25 ఆర్థిక సంవత్సరానికి దేశ మొత్తం ఎగుమతులు ఎంత ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి?
   1) 821.9 బిలియన్ డాలర్స్
   2) 822.9 బిలియన్ డాలర్స్
   3) 823.9 బిలియన్ డాలర్స్
   4) 824.9 బిలియన్ డాలర్స్
10. ఇటీవల వార్తల్లో నిలిచిన 'మౌంట్ ఇసో' ఏ రాష్ట్రంలో ఎత్తయిన శిఖరం?
   1) మణిపూర్ 2) మేఘాలయా
   3) మిజోరం 4) అరుణాచల్ ప్రదేశ్
11. రిషికేశ్-కర్ణప్రయాగ్ టన్నెల్ టీ-8 ఏ రాష్ట్రాలతో/కేంద్రపాలిత ప్రాంతాల్లో దేని లో ఉంది?
   1) హిమాచల్ ప్రదేశ్ 2) ఉత్తరాఖండ్
   3) సిక్కిం 4) జమ్మూ కశ్మీర్
12. డిపో దర్పణ్ పోర్టల్‌కు సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి.
   ఎ. ఇది ధాన్యం డిపో కార్యకలాపాలను డిజిటలైజ్ చేయడం, పర్యవేక్షించడం లక్ష్యంగా పెట్టుకుంది
   బి. ఇది భారత ప్రభుత్వ వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ చొరవపై పై వాటిల్లో సరైనది/సరైనవి?
   1) ఎ 2) బి
   3) ఎ, బి 4) ఏదీ కాదు
13. ఆపరేషన్ కగార్ ప్రాథమిక లక్ష్యం ఏమిటి?
   1) To Promote Rural Development in tribal areas
   2) To Eradicate maoist influence from Insuragency Affected Regions
   3) To Improve border security along India's eastern Frontier
   4) To provide Disaster Relief in Flood Prone Areas
14. ఇండో పసిఫిక్ మారిటైమ్ డొమైన్ అవేర్‌నెస్ చొరవకు నాయకత్వం వహిస్తున్నది?
   1) ASEAN 2) BRICS
   3) QUAD 4) AUKUS
15. ప్రపంచంలోనే అతిపెద్ద విద్యుత్ శక్తితో నడిచే నౌకను ఏ దేశం ప్రారంభించింది?
   1) జపాన్ 2) ఆస్ట్రేలియా
   3) చైనా 4) రష్యా

సమాధానాలు

1.2	2.1	3.1	4.2
5.4	6.1	7.2	8.3
9.4	10.1	11.2	12.1
13.2	14.3	15.2	

1. దేశంలో ఐసీఏఆర్ సంస్థలు అభివృద్ధి చేసిన మొదటి రెండు జన్యు సవరించిన వరి రకాలను ఇటీవల ఎవరు ప్రారంభించారు?
   1) నరేంద్ర సింగ్ తోమర్
   2) అమిత్ షా
   3) శివరాజ్ సింగ్ చౌహాన్
   4) పీయూష్ గోయల్
2. ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025 మొదటిసారి ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
   1) ఉత్తరప్రదేశ్ 2) జార్ఖండ్
   3) ఒడిశా 4) బీహార్
3. బాబా శివానంద్ వారణాసిలో మే 3న 128 ఏళ్ల వయసులో మరణించారు. ఆయనకు పద్మశ్రీ అవార్డు ఎప్పుడు లభించింది?
   1) 2019 2) 2020
   3) 2021 4) 2022
4. ఆంథోనీ అల్బనీస్ ఏ దేశ ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు?
   1) జపాన్ 2) ఆస్ట్రేలియా
   3) ఫ్రాన్స్ 4) జర్మనీ
5. డీఆర్‌డీవో తన స్ట్రాటోస్పియరిక్ ఎయిర్‌షిప్ ప్లాట్‌ఫాం విజయవంతంగా పూర్తి చేసిన మొదటి విమాన పరీక్షను ఎక్కడ నిర్వహించింది?
   1) షాపూర్ (మధ్యప్రదేశ్)
   2) బోపా (మధ్యప్రదేశ్)
   3) కాన్పూర్ (ఉత్తరప్రదేశ్)
   4) ఆగ్రా (ఉత్తరప్రదేశ్)
6. సింగపూర్ పీపుల్స్ యాక్షన్ పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో పీఏపీకి ఎవరు నాయకత్వం వహించారు?
   1) Peter Dutton

   2) Tharman Shanmugaratnam
   3) Lawrence Wong
   4) None of the above
7. అంతర్జాతీయ సౌర కూటమి ముసాయిదా ఒప్పందంపై సంతకం చేసి ప్రపంచంలో 123వ స్థానంలో నిలిచిన దేశం?
   1) అర్జెంటీనా 2) అంగోలా
   3) ఇటలీ 4) డెన్మార్క్
8. ఇటీవల మరణించిన 'అక్షరాస్యతా ఉద్యమ రాయబారి'గా గుర్తింపు పొందిన కేవీ రజియాను ఏ సంవత్సరంలో పద్మశ్రీ అవార్డుతో సత్కరించారు?
   1) 2020 2) 2021
   3) 2022 4) 2023
9. ప్రపంచ పత్రికా స్వేచ్ఛా సూచిక 2025ను దృష్టిలో ఉంచుకొని కింది ప్రకటనలను పరిగణించండి.
   ఎ. నార్వే మొదటి స్థానంలో ఉంది
   బి. భారత్ గతేడాది 159వ స్థానంలో ఉండగా ఇప్పుడు 151వ స్థానంలో ఉంది
   1) ఎ 2) బి 3) ఎ, బి
   4) ఏదీ కాదు

సమాధానాలు

1. 3	2. 4	3. 4	4. 2
5. 1	6. 3	7. 2	8. 3
9. 3			

1. ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవాన్ని ఏటా మే 7న నిర్వహిస్తారు. దీన్ని మొదట ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
   1) 1995 2) 1996
   3) 1997 4) 1998
2. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకొని మే 7న ప్రారంభించిన భారత సాయుధ దళాల ఆపరేషన్ పేరు ఏమిటి?
   1) ఆపరేషన్ త్రిశూల్
   2) ఆపరేషన్ సింధూర్
   3) ఆపరేషన్ బ్రహ్మ 4) ఆపరేషన్ రక్షక్
3. 2025లో జర్మనీ చాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ ఏ రాజకీయ పార్టీకి నాయకుడు?
   1) సోషల్ డెమోక్రటిక్ పార్టీ
   2) క్రిస్టియన్ డెమోక్రటిక్ యూనియన్
   3) ఫ్రీ డెమోక్రటిక్ పార్టీ
   4) ది గ్రీన్స్
4. జేమ్స్ అనే నవలకు 2025 పులిట్జర్ బహుమతిని ఫిక్షన్ రంగంలో గెలుచుకున్న వ్యక్తి ఎవరు?
   1) Colson white head
   2) George sounders
   3) Percival everett
   4) Viet thanh Nguyen
5. 2025, మే లో భారత్ ఏ దేశంతో మైలురాయి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసింది?
   1) బ్రిటన్ 2) రష్యా
   3) ఫ్రాన్స్ 4) అమెరికా
6. యూఎన్‌డీపీ-2025 మానవ అభివృద్ధి సూచికలో భారత్ ర్యాంకు ఎంత?
   1) 78 2) 127
   3) 164 4) 130
7. మాలేలోని మాల్దీవుల అంతర్జాతీయ ఆర్థిక కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి మాల్దీవులు 8.8 బిలియన్ డాలర్ల విలువైన ప్రధాన నూతన ప్రాజెక్టును ఏ సంవత్సరం నాటికి ప్రకటించింది?
   1) 2027 2) 2028
   3) 2040 4) 2030

సమాధానాలు

1. 2	2. 2	3. 2	4. 3
5. 1	6. 4	7. 4	

1. దేశంలో మొదటి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ పార్క్ ఏ రాష్ట్రంలో ఉంది?
   1) కర్ణాటక 2) మహారాష్ట్ర
   3) ఉత్తరప్రదేశ్ 4) ఛత్తీస్‌గఢ్
2. నూతనంగా కనుగొన్న 'ప్వానీ మాలిక్యూలర్ ఫామ్' దోమ ఏ ప్రాంతంలో కనుగొన్నారు?
   1) తూర్పు ఆఫ్రికా తీరప్రాంతం
   2) మధ్య ఆఫ్రికా
   3) మధ్య ఆసియా 4) ఆస్ట్రేలియా

3. 2025 టీ20 ముంబై లీగ్ సీజన్ కోసం సోబో ముంబై ఫాల్కన్స్ జట్టుకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) సచిన్ టెండూల్కర్
   2) కపిల్ దేవ్
   3) సౌరవ్ గంగూలీ
   4) ఎంఎస్ ధోని
4. సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్, కేవైసీ, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు జారీ ప్రొటోకాల్ వంటి నియంత్రణ మార్గదర్శకాలు పాటించడంలో విఫలమైనందుకు ఐసీఐసీఐ బ్యాంక్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విధించిన జరిమానా మొత్తం ఎంత?
   1) రూ.31.8 లక్షలు
   2) రూ.97.8 లక్షలు
   3) రూ.61.40 లక్షలు
   4) రూ.50 లక్షలు
5. అనురాధ ప్రసాద్ ఇటీవల ఏ రాజ్యాంగ సంస్థ సభ్యురాలిగా ప్రమాణస్వీకారం చేశారు?
   1) ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా
   2) నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్
   3) ఫైనాన్స్ కమిషన్
   4) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్
6. ఆర్బీఐ డేటా ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశ మొత్తం ఎగుమతుల విలువ ఎంత?
   1) 778.1 బిలియన్ డాలర్లు (యూఎస్)
   2) 800.0 బిలియన్ డాలర్లు (యూఎస్)
   3) 387.5 బిలియన్ డాలర్లు (యూఎస్)
   4) 824.9 బిలియన్ డాలర్లు (యూఎస్)
7. 2025, మే లో భారత్‌లో స్థానిక వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థలను పెంపొందించడానికి వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించిన సంస్థలు ఏవి?
   1) నీతి ఆయోగ్, సీఐఐ
   2) నీతి ఆయోగ్, ఎఫ్ఐసీసీఐ
   3) గేమ్, సీఐఐ
   4) నీతి ఆయోగ్, గేమ్
8. దేశంలో ఎంఎస్ఎంఈల పోటీతత్వాన్ని పెంచడంపై నివేదికను విడుదల చేయడానికి నీతి ఆయోగ్‌తో ఎవరు సహకరించారు?
   1) నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
   2) మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ
   3) ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్ రిలేషన్స్
   4) ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాంపిటీటివ్‌నెస్
9. ఆసియా క్రీడలు సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 (2026) వరకు ఎక్కడ నిర్వహించనున్నారు?
   1) బీజింగ్, షాంఘై
   2) సియోల్, భూషణ్
   3) టోక్యో, ఒసాకా
   4) ఐచి, నగోయా
10. వాషింగ్టన్ డీసీలో జరిగే ప్రపంచ బ్యాంకు భూ సమావేశంలో భారతదేశ SVAMITVA పథకాన్ని అమలు చేయడానికి నోడల్ మంత్రిత్వ శాఖ ఏది?
   1) పట్టణ అభివృద్ధి శాఖ
   2) పంచాయత్ రాజ్ శాఖ
   3) గ్రామీణాభివృద్ధి శాఖ
   4) వ్యవసాయా